విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 14, మార్చి 2024

విలువలతో కూడిన కవిత్వం మొల్లమాంబ ప్రత్యేకం

ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కవిత్వమైనా.. బోధ నలయినా గ్రామీణ స్థాయి ప్రజల మనస్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచిపోతాయని... ఈకోవకు చెందినదే మొల్ల మాంబ అని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభిప్రాయపడ్డారు. విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడం ఆమె ప్రత్యేకత, సొంతం అన్నారు. బుధవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొల్ల మాంబ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ.. రామాయనాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకీ లాంటి మహనీయు లు రచించిన రామాయణం గ్రంథాలను ఆధా రం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణం రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. మొల్ల రామాయణంలో కంద పద్యాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజ యభాస్కర్ రెడ్డి (అడ్మిన్), జి.రామకృష్ణ (సెబ్) ఎస్ లక్ష్మి నారాయణరెడ్డి (ఏ.ఆర్), అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఒ శంకర్, సిబ్బంది, ఆర్‌ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, రమణ పాల్గొన్నారు.

ఘనంగా మొల్ల జయంతోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల జిల్లా స్థాయి జయంతోత్సవము ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆతుకూరి మొల్ల జయంతోత్సవము సందర్భంగా కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రిగా ఆతుకూరి మొల్ల ఎంతో ప్రసిద్ధి గాంచిందన్నారు. తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణాన్ని రాసారని, మొల్ల స్వస్థలం కడప జిల్లా, గోపవరం మండలం, గోపవరం అన్నారు. మొల్ల శ్రీకృష్ణదేవరాయల కాలానికి చెందినదని ఆమె కవిత్వం సరళమైంది, రమణీయమైనదన్నారు. కార్యక్రమంలో ఏపీ వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాష్ట్ర అధికార ప్రతినిధి, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఓబుళపతి, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు రామాంజనేయులు, శ్రీనివాసులు, జలాలపురం పోతులయ్య, సతీష్ కుమార్, లక్ష్మి నారాయణ, ఓబులేసు, రామాంజనేయులు పాల్గొన్నారు.

జనసేనలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని 11వ వార్డు పోరాట కాలనీకి చెందిన 50 కుటుంబాల జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి కదిరి శ్రీకాంత్ రెడ్డి జనసేన పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. పౌర రామాంజనేయులు, మేదసరి శివగంగన్న, రమేష్, ఈశ్వర్, మహేష్, కుల్లాయప్ప, చౌదయ్యా, దినేష్, నాని మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని వైసీపీ నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి లేదని వాపోయారు. జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి తీసుకోనిరావడానికి ప్రయత్నం చేయాలని, అందులో భాగంగా తాడిపత్రి నియోజక వర్గ అభ్యర్థి జెసి. అస్మిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

పాత్రికేయుడు సిద్దు మరణం తీరని లోటు

ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సిద్దు మృతదేహం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం ఈటీవీ ఛానల్లో పని చేస్తున్న సిద్దు మంగళవారం రాత్రి 10.30 గంటలకు వారి స్వగృహంలో గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన పలువురు ఆయన భౌతిక దేహాన్ని దర్శించి నివాళులు అర్పించారు. సిద్దు ఎ.బి.యన్, ఈ టీవీ ఛానల్లో పనిచేసి మంచి పేరు తెచ్చుకొన్నారు. ప్రెస్ క్లబ్ లో సిద్దు అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం కలవాడు. ఆయనకు భార్య కవితా, ముగ్గురు ఆడపిల్లలు తస్లిమ్, తానిమ్, పరిదాభాను తండ్రి మరణంలో కూడా ఇంటర్ పరీక్షలు రాస్తున్న పెద్దకూతురు తస్లిమ్ ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు ఆదర్శం. ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆయన పార్థివ దేహాన్ని దర్శించి ఘన నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి మనో ధైర్యం దేవుడు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

సైనికుల్లా పనిచేద్దాం..

ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

విశాలాంధ్ర, డి.హిరేహాల్ : వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా, సైనికుల్లా పనిచేసి ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలని రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని డి.హిరేహాల్‌లో వైఎస్ఆర్ నాయకుడు తొండే వెంకటేష్ ఇంట్లో మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైసీపీ హయాంలో సంక్షేమ పథకాలకు అర్హులందరికీ అందించామన్న విషయాన్ని విస్తృతంగా పనిచేసి జగన్మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, అలాగే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నేను లోకల్ అభ్యర్థిని మీ గ్రామంలో ఏమైనా సమస్య ఉంటే నా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ బోజారాజ్ నాయక్ కన్వీనర్ వన్నూర్ స్వామి జగదీష్ రంతుల్లా జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి సర్పంచులు శ్రీనివాస రెడ్డి మల్లికార్జున పద్మనాభరెడ్డి రవీంద్రరెడ్డి అంజిరెడ్డి కల్యం సురేష్ నాగరాజ్ కాంతారావు గొల్ల సురేష్ ఏరిస్వామిమల్లికేతి గోవింద హిరేహాల్ వన్నూర్‌స్వామి మంజు శివరామరెడ్డి పాల్గొన్నారు

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ చేయూత నాలుగవ విడత పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాబితలారి బి.రంగయ్య అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్ నారాయణ మాట్లాడుతూ శెట్టూరు మండల వ్యాప్తంగా 2830 మహిళా సంఘాలకు సభ్యులకు 5,30,62500 మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేయూత, ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాల ద్వారా మహిళల అకౌంట్లో వేస్తున్న సొమ్ము వృథా కావడం లేదన్నారు. మహిళలంతా తమకు అందించిన సొమ్మును తమ కుటుంబాలను అభివృద్ధి కోసం వినియోగించడం కనిపిస్తోందన్నారు. చిరు వ్యాపారాలు చేసుకోవడమో, ఉన్నవాటిని మరింత అభివృద్ధి చేసుకోవడమో చూస్తున్నా రు అన్నారు. ప్రభుత్వ పథకాల కారణంగా నేడు కుటుంబ విషయాల్లో మహిళలు నిర్ణయాత్మకంగా,వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు.మహిళల ఆరోగ్యం కోసం అంగన్‌వాడీల ద్వారా సంపూర్ణ పోషణ రూపంలో పోషకాహారం, ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వైద్యం, జనని సురక్ష యోజన, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్, మహిళల భద్రత కోసం దిశయాప్ వంటి పథకాలెన్నో ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల అమలు ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను జగనన్న ప్రభుత్వం మహిళలకు అప్పగిస్తోందని, ఆ బాధ్యత గుర్తించి మహిళలు నడుచుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ పథకాలు ఇలానే వస్తూ ఉండాలి అంటే మరో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గెలిపించుకోవాలని కోరారు అనంతరం పథకం లబ్ధిదారులకు మెగా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రాధా రాణి, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పే స్వామి,జెడ్పిటిసి మంజునాథ్, ఎంపీపీ శ్రీమతి లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసింహారావు ఈఓఆర్డి రఘు రామారావు వైస్ ఎంపీపీ చెవులకిష్టప్ప, పెరుగు తిమ్మరాజు, సోమనాథ్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి ఎమ్మెస్ హనుమంతరాయుడు శివన్ యాదవ్, పోస్ట్ రామకృష్ణ, వడ్డే ముత్తాలు,గంగాధర అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు మండల సమైక్య అధ్యక్షురాలు సుశీలమ్మ ఏపీఎం సద్దానప్ప పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు - 2024పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల వ్యయ పరిమితి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ర్యాలీ/బహిరంగ సభలకు అనుమతులు మొదలైన వాటి గురించి జాయింట్ కలెక్టర్ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారన్నారు. ఎన్నికల్లో ఏం చేయాలి.. ఏం చేయకూడదు అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదన్నారు. ఎన్నికల కమీషన్ ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం జరుగుతోందని, వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తామని, సూచనలపై అవగాహన ఉండడం కీలకమన్నారు. కార్యక్రమంలో ఈఆర్వో శిరీష, తహసీల్దార్ శ్రీనివాసులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విడపనకల్లులో పోలీసుల కవాతు

విశాలాంధ్ర-ఉరవకొండ : త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గ విడపనకల్లు లో బుధవారం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, గుంతకల్లు డీఎస్పీ శివ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మంచి ప్రభుత్వాన్ని.. ఆదరించండి

విశాలాంధ్ర-శింగనమల: దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఇంటకీ సంక్షేమ పథకాలు అందిస్తూ, మరో వైపు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ప్రజలను కోరారు. బుధవారం నార్పలలోని సుల్తాన్ పేట దగ్గర ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుల్తాన్‌పేట, దుగుమర్రి, నిలితొట్టిపల్లి, తుంపెర,నర్సాపురం ఎస్టీ కాలనీ, రంగాపురం, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో వైసీపీ నాయకులతో కలసి పర్యటించి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి హామీని నెరవేర్చిన నాయకుడు జగనన్న మాత్రమే అని తెలిపారు. గతంలో పాలించిన పార్టీలు ఇచ్చిన హామీని నెరవేర్చాయా? అని ప్రశ్నించారు. జగనన్నను గెలిపించడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర - అగళి : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ, పక్షోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాల వాడకంపై గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు సూపర్‌వైజర్ లీలావతి అవగాహనా కల్పించారు. ఉల్లేకెర అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల పౌష్టికాహారం లభిస్తుందని తెలిపారు. ఎంపిపి రేణుక మాట్లాడుతూ తృణ ధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు,జొన్నలు, కొర్రలు, సజ్జలు, ఉలవలు, అరకులు, ఆకు కూరలు, కూరగాయలు, తినడం వల్ల గ్యాస్టిక్,క్యాన్సర్, అజీర్తి తదితర అనారోగ్యాలు దరిచేరవన్నారు. రక్తహీనత ఉన్న వారు ప్రతిరోజూ పచ్చి వేరుశనగ విత్తనాలతో పాటు బెల్లాన్ని కలిపి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రామాంజి నమ్మ, మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, హెచ్చిహళ్ళి పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలు రమ్య, రంగలక్ష్మి, వీణ, రమాదేవి, పాల్గొన్నారు.

ఓటమి భయంతో చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేశవ్

విలేకరుల సమావేశంలో వైసీపీ నేతలు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఓటమి ఖాయమైందని ఆ భయంతోనే ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రలోభాల పర్వం మొదలుపెట్టాడని, అందులో భాగంగానే చీరలు పంపిణీ చేశారని వైసీపీ నేతలు ఆరోపించారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, సర్పంచ్ లలిత, కమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు తేజోనాథ్, వెంకటేష్, పట్టణ, రూరల్ కన్వీనర్లు ఏసీ ఎర్రిస్వామి, సుంకన్న, కమిటీ సమన్వయకర్త ఓబన్న, నేతలు అశోక్ కుమార్, వన్నప్ప, మీనుగ బసవరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలిచిన పయ్యావుల కేశవ్ గడిచిన ఐదేళ్లు కనిపించకుండా పోయాడని విమర్శించారు. ప్రజలకు తాను ఏమి చేశానో చెప్పుకోలేని కేశవ్ తాయిలాలు ఇచ్చి అడ్డదారిలో గెలవటం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ తాయిలాలు పంచుతూ ఓటర్లను ఎందుకు మభ్యపెడుతున్నారని మీ గత పాలనపై గ్యారెంటీ లేకనా లేక చంద్రబాబును ప్రజలు నమ్మకం లేదన అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో కూడా గెలవలేమని తెలుసుకున్న పయ్యావుల కేశవ్ ఇళ్ల పట్టాలు పంపిణీ అని చెప్పి దొంగ పట్టాలు పంచి ఓట్లు దండుకున్నాడని ఆరోపించారు. అప్పుడు మోసం తో గెలిచిన పయ్యావుల నాలుగేళ్ళ 9 నెలలు కనిపించకుండా పోయాడన్నారు. కనీసం కరోన సమయంలో కూడా బయటకు రాని మానవత్వం లేని మనిషి కేశవ్ అని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని అప్పుడే డ్రామాలు మొదలెట్టారని చెప్పారు. పయ్యావుల కేశవ్ నువ్వు చీరలు కాదు కదా తులం బంగారు పంచి పెట్టినా ప్రజలు మాత్రం నిన్ను నమ్మరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉరవకొండ గడ్డపై వైస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయమని విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే గా గెలవగడం ఖాయమైందన్నారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు టీడీపీ ప్రలోభాలకు లొంగవద్దని చీరలు ఇస్తే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

పేదవాడి దరిచేరిన కార్పొరేట్ వైద్యం

ఈ ఘనత సీఎం జగన్‌దే.. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి అన్నారు. ఉరవకొండ నియోజకవర్గం కొనకొండ్ల గ్రామంలో రూ.7.06 ఓట్ల రూపాయల నిధులతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్య వైద్య రంగానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. పేద ప్రజలందరికీ కూడా వైద్యం అందించాలన్న లక్ష్యంతో వైద్య రంగంలో అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష,108 మరియు 104 ద్వారా పేదలకు అనేక వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు వైద్య శాఖలో దాదాపు 40 వేల పోస్టులను కూడా ప్రభుత్వం భర్తీ చేసిందని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కలిగి ఉన్నా యని ప్రజలందరూ కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనకొండ్ల గ్రామంలో సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని తదితర శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ శ్రీపాల్ రవికుమార్, డాక్టర్ గంగాధర్, జయవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ల తనిఖీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్లను నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం ఈవీఎంలను భద్ర పరిచిన గోడౌన్లను నగరపాలక సంస్థ కమిషనర్ తనిఖీ చేయడం జరిగింది. భద్రతా చర్యలను కమిషనర్ పరిశీలన చేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, వైసీపీ ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్ కుమార్, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్ వలి, సిపిఎం ప్రతినిధి, తహసీల్దార్ శివరామిరెడ్డి, డిటి దివాకర్ బాబు, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్ పాల్గొన్నారు.

షార్టుసర్క్యూట్‌తో పశుగ్రాసం దగ్ధం....

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : బొమ్మనహాల్‌లో బుధవారం 11కె.వి తీగలు షార్ట్ సర్క్యూట్‌తో నిప్పు రవ్వలు పడి గడ్డి దగ్ధమైంది. ఉదయం గ్రామ శివారులో ఉన్న గ్రామానికి చెందిన కంప్లీ వంద్రప్ప 32 ఎకరాల గడ్డి కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్నాడు. విద్యుత్ స్తంభాలతీగలు రాసుకుని నిప్పురవ్వలు కింద ఉన్న గడ్డి వాములపై పడడంతో మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే రాయదుర్గం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అక్కడి నుండి వచ్చేందుకు అలస్యం కావడంతో బొమ్మనహాల్ జిందాల్ కర్మాగారానికి చెందిన ఫైర్ ఇంజన్‌ను రప్పించి మంటలు అదుపు చేశారు. అక్కడే గుడిసెకు నిప్పంటుకోకుండా జాగ్రత్త పడ్డారు. రూ.2.లక్షల విలువైన పశుగ్రాసం దగ్ధమైంది ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-ఉరవకొండ: త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ సిబ్బందికి బుధవారం ఉరవకొండ ఎంపీడీవో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కేతాన్ గార్గ్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని తెలిపారు.

నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యం ..

టీడీపీ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు



విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తానని టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. చెట్టూరు మండలం కరిడిపల్ల చింతర్లపల్లి గ్రామాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని ఆయా గ్రామాల రైతులు సురేంద్రబాబు దృష్టికి తీసుకురాగా తక్షణమే జేసీబీలు హిటాచిలతో రోడ్డు మరమ్మతులు ప్రారంభించారు. ఆయా గ్రామ రైతులు అమిలినేనికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డుపైనే చెత్త చెదారం

మొద్దు నిద్రలో పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలోని పి.కొండాపురంలో పారిశుధ్యం వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. రోడ్లపైనే చెత్త చెదారం కాలువలోని చెత్తను రోడ్డుపైనే వేయడంతో రాకపోకలు జరపడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు ఇంటి పన్ను కొళాయి పన్ను ఇతరత్రా పన్నులు వందల రూపాయలు వసూలు చేస్తున్నారు కానీ ఇలా చెత్త చెదారం అంతా రోడ్లపై వేస్తే ప్రజలు రోగాల బారిన పాడరా అని ఎస్సీ కాలనీ రోడ్డులో గల కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.? పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి వైఖరితో దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు మొద్దు నిద్రలో నుండి బయటకు రావాలని వెంటనే ఈ కంపును క్లీన్ చేయించాలని పి.కొండాపురం దళిత ప్రజలు కోరుకుంటున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 14, మార్చి 2024

విద్యుత్ కనెక్షన్ల కోసం ... వెంపర్లాట

ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరుగుతున్న రైతులు

సొమ్ము చేసుకుంటున్న అధికారులు

ఆన్‌లైన్‌లో నమోదుకు ముందే లక్షలు తీసుకొని.. ఆపై దాటవేత..

విశాలాంధ్ర-అగళి : బతుకు తెరువు కోసం తమ పొలాల్లో బోర్ బావులను తవ్వించుకొని రైతులు వివిధ పంటలు సాగు చేసుకొని ఆర్థికంగా ఎదుగుదామన్న ఆలోచనలకు విద్యుత్ శాఖ అధికారులు గండికొడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులు అప్పుల ఊబిలోకి చిక్కుకుంటున్నారు. బోర్ బావుల్లో సమృద్ధిగా నీరు పడిందని పడిన సంబరం విద్యుత్ కనెక్షన్ కోసం అధికారులు చుట్టూ ఏళ్ల తరబడి కాళ్ల ఇరిగేలా తిరుగుతుండటంతో విసిగివేశారి పోతున్నారు. ఒక బోర్ బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి ప్రభుత్వ నిబంధనల మేరకు మూడు విద్యుత్ స్థంభాలు, అవసరమైన సామగ్రితోపాటు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి రూ.20 వేలు వరకు రైతు చెల్లించాల్సి ఉంటుంది. అధికారులు మాత్రం లక్షలకు లక్షలు వసూళ్లు చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేవలం అంచనాలు తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ముందే లక్షలు తీసుకొని కార్యాలయ చుట్టూ రైతులను తిప్పుకొంటున్నారు. రైతుల పొలంలో ట్రాన్సుఫార్మర్ ఏర్పాటుకు ప్రభుత్వమే విద్యుత్ స్థంభాలు, సామగ్రి దిమ్మ ఏర్పాటుకు కూడా బిల్లులు అందిస్తున్న పని మొత్తం రైతులతోనే చేయించి బిల్లులను సదరు కాంటాక్ట్‌దారులు కాజేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెండేళ్ల నుంచి అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించిన ప్రతిపాదనలు బుట్టదాఖలైన్నాయి. కాగా ఆర్థిక,అంగ బలం వున్నవారికి సీనియారిటీతో సంబంధం లేకుండా ఆగమేఘాలపై కనెక్షన్లు మంజూరు చేస్తున్నారని మండిపడుతున్నారు పేద రైతులు..

అధికారులకు వరంగా మారిన వాల్టా చట్టం.. భూగర్భ జలాలు అడుగంటాయని ప్రభుత్వం దాదాపు 90 శాతం గ్రామాలను వాల్టా చట్టంలోకి తెచ్చింది ఆ గ్రామాల్లో బోర్ బావులకు విద్యుత్ కనెక్షన్‌కు ఇవ్వడానికి తప్పనిసరిగా వాల్టా చట్టం సర్టిఫికెట్ పొందుపరచాలి. అయితే రెవిన్యూ అధికారులు ఆ సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడంతో ఇదే అదునుగా భావించిన విద్యుత్ శాఖ అధికారులు వాల్టా చట్టం లేనిదే కనెక్షన్ ఇవ్వడానికి సాధ్యం కాదని చెప్పి ఎక్కువ మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారన్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో అగళి మండలంలో, అమరాపురం మండలంలో పని చేసిన ఇద్దరు అధికారులు ఎక్కువ మంది రైతుల నుండి ఎక్కువ మొత్తంలో కనెక్షన్ కోసం వసూళ్లు చేసినట్లు తెలిసింది. ట్రాన్సుర్మర్లు తమ వద్ద ఉంచుకొని ఇతర రైతులకు సర్దుబాటు చేస్తూ ఆర్థికంగా లబ్ధిపొందుతున్నారు.

వడ్డీ లేకుండా పన్నులు చెల్లించి..

మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ పన్నులను ఈనెల 31వ తేదీలోగా వడ్డీ లేకుండా చెల్లించి, పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పురపాలక సంఘం కార్యాలయానికి చెల్లించాల్సిన పనులను ఆన్‌లైన్ ద్వారా గానీ, మున్సిపల్ ఆఫీసులో గానీ, ఎస్బిఐ కాలనీ సచివాలయం (నియర్ ఎంపీడీవో ఆఫీస్), పీఆర్టీ వీధిలోని సచివాలయం, గీతానగర్‌లోని సచివా లయం, పార్థసారథి-2లోని సచివాలయం (ఎర్రగుంట దేవి నర్సింగ్ హోమ్ ఎదురుగా) గల కేంద్రాలలో పన్నులు చెల్లించాలని తెలిపారు. పురపాలక సంఘానికి రావలసిన పనులతోనే పట్టణ అభివృద్ధి ఆధారపడి ఉందని, ఇటువంటి వడ్డీ లేకుండా అసలు మాత్రమే కట్టే అవకాశాన్ని పట్టణ ప్రజలు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశ్నపత్రం లీక్ చేస్తేలో క్షణంలో దొరికిపోతారు...

- ఎలాంటి పొరపాట్లు లేకుండా 18 నుంచి పది పరీక్షలు - డీఈఓ వరలక్ష్మి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ఈనెల 18 నుండి 30 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి బి.వరలక్ష్మి పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లపై బుధవారం ఆమె తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాలల్లో 44,063 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ప్రతి రోజు పరీక్షలు జరుగుతాయన్నారు.అదేవిధంగా ఒపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు 18 నుంచే రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 నిముషాలకు వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 3,749 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.ఇన్విజిలేటర్లు పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్ చూసే ఆ విద్యార్థి తెలుగు మీడిమమా, ఇంగ్లీషు మీడియం, ఏ సబ్జెక్టు పరీక్ష రాస్తున్నాడని తెలసుకుని ప్రశ్నపత్రం ఇవ్వాలని, ప్రశ్నపత్రం తప్పుగా ఇస్తే ఇన్విజిలేటర్లుపై తక్షణమే చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని పది పరీక్ష కేంద్రాలల్లోని గదుల్లో టేబుల్స్, వెలుతురు, బాత్‌రూమ్‌లు, మంచినీరు ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు అబ్జర్వర్‌గా ఆర్జేడి వ్యవహరిస్తున్నారని, మండల స్థాయిలో ఎంఈవోలనే ఎగ్జామినేషన్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు.సీవోలు, డివోలను ఇప్పటికే నియమించి వారికి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శిక్షణా ఇచ్చామని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్స్ నియమాకాలు జరుగుతున్నాయని తెలిపారు. పరీక్షల డ్యూటికి నియమితుల్కైన ఇన్విజిలేటర్లు ఎలాంటి సెలవులు ఉండవని, తప్పనిసరిగా విధులకు హాజరు కావాల్సిందేనన్నారు.

పరీక్ష కేంద్రాలకు విద్యుత్ కోత లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరామన్నారు. పరీక్ష కేంద్రాలల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిల్లాలో ఎక్కడ సమస్యత్మక పరీక్ష కేంద్రాలు లేవన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ప్రశ్నపత్రంపై క్యూ ఆర్ కోడ్ స్కాన్ ఉంటుందని,ఎవరూ ఎక్కడ ప్రశ్నపత్రం లీక్ చేసినా క్షణంలో దొరికిపోతారన్నారు. ఎవరూ కూడా అలాంటి తప్పులకు పాల్పడవద్దని హెచ్చరించారు. 200 మంది బ్లైండ్ విద్యార్థులు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని, వారికి ఆన్‌లైన్‌లో ప్రతేక ఇన్‌స్ట్రక్టర్ల ద్వారా జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం ఏసీ గోవిందు నాయక్, డిసీఈబీ పురుషోత్తంబాబు, సూపరింటెండెంట్ సరళ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూళ్లలో అక్రమ వసూళ్లు ఆపాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి ఓపెన్ ఇంటర్మీడి యట్ ఓపెన్ పరీక్షలలో విద్యార్థుల నుండి ఆయా కళాశాల స్కూల్లో యాజమాన్యం విద్యార్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నారని వారి పైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ లాజర్ కి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పవన్, బాబ్జాన్, బాబావలి, వినతిపత్రం డీఈవో కార్యాలయంలో బుధ వారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల నుండి 12 వేల నుండి 15 వేల వరకు వసూళ్లకు యాజమాన్యం పాల్పడుతున్నారన్నారు. ఈనెల 18వ తేదీ నుండి ఓపెన్ పరీక్షలు జరుగుతున్నందున హాల్ టికెట్ ఇవ్వడానికి కూడా ఒక్కొక్క విద్యార్థి నుండి 1000 రూపాయల వరకు వసూళ్లకు పాల్పడుతున్నారు అన్నారు పుట్టపర్తి, పెనుగొండ, కదిరి, ప్రాంతాలలో 2500 మందికి పైగా 11 కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, యాజమాన్యం ఇలా అక్రమ వసూళ్లకు పాల్పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మాత్రమే కట్టించుకోవాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వీరేశ్, హర్షకుమార్, భరత్, హరి, పాల్గొన్నారు.

నేటి కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడిబండ : మడకశిర కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆర్.నాగరాజ్ తెలిపారు. సిడబ్ల్యూసి సభ్యులు నీల కంఠాపురం రఘువీరారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని, ముందుగా నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నియోజకవర్గం కాంగ్రెస్ ప్రతినిధుల సభ నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు చూడబడును ...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ఇటీవలే పోతుకుంట రోడ్డులో నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని, ఈ నూతన ఆసుపత్రిలో ఉదయం తొమ్మిది నుండి 12 గంటల వరకు ఓపి మాత్రమే చూడబడునని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ తెలిపారు. పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు మాత్రమే వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఓపి కొరకు నూతన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. రోగులందరూ కూడా వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగు నీరును అధికంగా సేవించాలని వారు తెలిపారు. కావున రోగులు పై విషయాన్ని గమనించి, సహకరించాలని తెలిపారు.

దాతల సహకారంతోనే సేవా కార్యక్రమాలు ...

విశాలాంధ్ర-ధర్మవరం: దాతల సహాయ సహకారములతోనే మానవతా సంస్థ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, కార్యదర్శి చిన్నప్ప తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఇటువంటి మానవతా సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో మానవతా సంస్థ గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ, పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు, ఆరోగ్య విషయాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర విషయాలను సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. పట్టణంలో మానవతా సంస్థను మరింత విస్తరింప చేస్తామని తెలిపారు. దాతలు కూడా ముందుకు రావాలని తెలిపారు. ఆసక్తిగల దాతలు సెల్ నెంబర్... 9490540321 కు గాని 8019859380 కు సంప్రదించాలని కోరారు.

నాయి బ్రాహ్మణుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర- ధర్మవరం: నాయి బ్రాహ్మణుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎల్సీకే పురములో ధన్వంతరి త్యాగ రాజ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో నిర్మించిన ధన్వంతరి త్యాగ రాజ సంగీత కళాక్షేత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలలో నాయి బ్రాహ్మణుల పాత్ర ఎంతో కీలకపాత్ర పోషించారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. గతంలో ఆలయ ఏర్పాటు కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్‌తో మాట్లాడి ఎల్సికేపురంలో స్థలాన్ని కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రముఖ ఆలయ పాలక మండలలో సభ్యు లుగా నాయి బ్రాహ్మణులకు కూడా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. బార్బర్ షాపులు ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న చేదోడు ద్వారా ప్రతి సంవత్సరం రూ.10 వేలు అందించడంతోపాటు ఉచిత విద్యుత్తును కూడా అందిస్తున్నామని తెలిపారు. తదుపరి నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులను ఎమ్మె ల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల జయ రాంరెడ్డి, కౌన్సిలర్లు మేడాపురం వెంకటేష్, గోరకాటి పురుషోత్తం రెడ్డి, చింత ఎల్లయ్య, సీనియర్ నాయకులు చాంద్ బాషా, ఉడుముల రామచంద్ర, రాయపాటి రామకృష్ణ, చాంద్ బాషా, ఆలయ కమిటీ అధ్యక్షులు మాల్యంతం రామచంద్ర, ఉపాధ్యక్షులు శివరాం, అంజనే యులు, సాయి,తిరుపతయ్య,శ్రీనివాసులు, ధనుంజయ పాల్గొన్నారు.

వందే భారత్ రైలుతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: వందే భారత్ రైలుతో ప్రయాణికులకు అన్ని వశలతో కూడిన సౌకర్యం ఉంటుందని భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అంబటి సతీష్, రైల్వే స్టేషన్ మేనేజర్ నరసింహ నాయుడు తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఇటీవల ధర్మవరంకు వచ్చిన వందే భారత్ రైలుకు జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. స్టేషన్ ఆవరణలోనే ఒక ఉత్పత్తి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుత్తు రైలును భారత ప్రభుత్వం తయారు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. గతంలో సుదూర ప్రాంతాల కు వెళ్లాలంటే అధిక సమయం పట్టేదని ప్రస్తుతం ఈ వందే భారత్ రైలుతో ప్రయాణం సుగమం అయిందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. వందే భారత్ రైలుకు కూడా ధర్మవరం ప్రజలు ఘనస్వాగతం పలకడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, గొట్లురు చంద్ర, జింక చంద్రశేఖర్, డి.ఎస్.ఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఖాద్రి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను

విజయవంతం చేద్దాం..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో వెలసిన శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖాద్రీశుని ఆలయంలో జరిగిన సమన్వయ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుండి ఏప్రిల్ 2 వరకు పక్షం (15) రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లక్షలాదిమంది హాజరయ్యే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తామని పలు శాఖల అధికారులు తెలిపారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ కార్యనిర్వాహణాధికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి, ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, డీఎస్పీ శ్రీలత, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తహసిల్దార్ పుల్లారెడ్డి, ఉత్తమ్ రెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, గుడిసె దేవానంద్ పాల్గొన్నారు.

అభివృద్ధే ఎజెండాగా పని చేసే

కందికుంటను గెలిపించండి

ప్రచారం చేస్తున్న కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోదదేవి

విశాలాంధ్ర-కదిరి: కదిరి అభివృద్ధే ఎజెండాగా పని చేసే టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కందికుంట యశోదదేవి ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డ్ (ఆర్ఎస్ రోడ్డు)లో ఇంటింటా తిరిగి జనసేన,బిజెపి కూటమి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యశోదదేవి మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో దేశంలో అనేక రాష్ట్రాలు అభివృద్ధి చెందుతుంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం కొన్ని దశాబ్దాలు అభివృద్ధిలో వెనుకబడి పోయిందని విమర్శించారు. గడచిన అయిదేళ్లలో దాదాపు రూ.10 లక్షల కోట్ల మేరకు రుణాలు చేశారని రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జగన్ నొక్కుతున్న బటన్ల ద్వారా, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేయడం తప్ప జగన్ అయిదేళ్లలో అభివృద్ధి శూన్యం అన్నారు. బడుగు, బలహీన, సామాజిక వర్గాలు జగన్ పాలనలో అష్ట కష్టాలు పడుతున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలిపితే ఎలా ప్రతి కార్యకర్తలు పని చేయాలని పిలుపు నిచ్చారు.గత ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంతో ఆకాశమే హద్దుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అరచేతిలో స్వర్గం చూపించారని ఎద్దేవా చేశారు. ఎవరైనా ప్రశ్నిస్తే అన్యాయంగా దౌర్జన్యాలు, పోలీసుల కేసులు రాష్ట్రంలో నిత్యకృత్యం అయ్యాయని తెలిపారు. టిడిపి ఇంచార్జ్ కందికుంట ప్రసాద్ ను, చంద్రబాబు బాబు నాయుడుని భారీ మెజారిటీతో గెలిపించి నవ శకానికి నాంది పలకాలనీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి మండలంలో టీడీపీకి భారీ షాక్

విశాలాంధ్ర-పరిగి: పరిగి మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఒంటెద్దు పోకడలతో విసిగిపోతున్నామని, పార్టీలు అందర్నీ కలుపుకొని పోకుండా తనకు కావలసిన వాళ్లతో మాత్రమే మాట్లాడుతూ మిగతా వారిని నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. ఇదేవిధంగా ప్రవర్తిస్తూ ఉంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతతో కూడిన విధంగా సమర్థవంతంగా నిర్వహించినప్పుడే ఎన్నికల ప్రక్రియ విజయవంతం అవుతుందని ఆర్డిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలోని సెక్టర్ ఆఫీసర్స్, సెక్టర్ పోలీస్ ఆఫీసర్స్, సెక్టర్ సూపర్వైజర్లు, 7 టీమ్స్‌ల అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధివిధానాలపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ పోలింగ్ బూత్ వద్ద కూడా పొర పాట్లకు తావు ఇవ్వరాదని సూచించామని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మార్వోలు.. రమేష్-ధర్మవరం, నజ్మా భాను-తాడిమర్రి, సరస్వతి- ముదిగుబ్బ, శివశంకర్ నాయక్-బత్తలపల్లి, నియోజకవర్గం లోని ఎన్నికలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ఉండాలి



విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన తప్పనిసరిగా చేసుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర పర్యవేక్షణ అధికారిని జి. ప్రభ, ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎకో క్లబ్ ఆవశ్యకతను, లైఫ్ స్కిల్స్ ను కాలుష్యం నివారించేందుకు మొక్కలను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ నాగ అనిల్ కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, రాష్ట్ర ఎన్జిసి టీము, పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అను ప్ తదితరులు పాల్గొన్నారు.

18వ తేదీ నుంచి ఒంటిపూట బడులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో గల ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో ఈనెల 18వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారిని-1 రాజేశ్వరి దేవి, మండల విద్యాశాఖ అధికారి-2 గోపాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీ నుంచి పట్టణంలోని 10 పరీక్ష కేంద్రాలు గల పాఠశాలలు మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు బడిని నిర్వహించాలని తెలిపారు. మిగిలిన పాఠశాలలు ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నిర్వహించాలని తెలిపారు. ఎటువంటి పరిస్థితులలో అదనపు తరగతులను నిర్వహించరాదని, వేసవి కాలం ఉన్నందున విద్యార్థులు వడదెబ్బకు శోకకుండా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బి ఎస్ ఆర్ బాలుర ఉన్నత పాఠశాల, బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ఎస్పీసీఎస్ బాలుర మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జీవానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, యశోద కాన్సెప్ట్ హై స్కూల్, సుందరయ్య నగర్ శ్రీ గణేష్ పురపాలక ఉన్నత పాఠశాలలో మాత్రమే పదవ తరగతి పరీక్ష కేంద్రాలు (10) ఉంటాయని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలలో ఉన్న ప్రధాన ఆచార్యులు మిగిలిన తరగతులకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 4:00 వరకు ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలిపారు.

తెలుగు కవయిత్రి మొల్లమాంబ

సేవలు చిరస్మరణీయం....

విశాలాంధ్ర-పుట్టపర్తి: విలువలతో కూడిన కవిత్వం.. మొల్లమాంబ ప్రత్యేకం అని డీఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డిఆర్ఓ కొండయ్య,బీసీ కార్పొరేషన్ అధికారి నిర్మల, ఆ హుడా వైస్ చైర్మన్ లక్ష్మీ నరసమ్మ, కుమ్మరి కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. డీఆర్ఓ మాట్లాడుతూ కవిత్వమయినా... బోధనలయినా గ్రామీణ స్థాయి ప్రజల మనస్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచిపోతాయని... ఈకోవకు చెందినదే మొల్లమాంబ అని తెలిపారు. వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణం గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణం రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కే వెంకటనారాయణ, నాగరాజు, రామలింగేశ్వర, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఇతర కుల సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన ద్విచక్ర వాహనం.. వ్యక్తి మృతి...

విశాలాంధ్ర-ధర్మవరం: చిగిచెర్ల- కందుకూర్ గ్రామాల మధ్య టు వీలర్ లో ప్రయాణిస్తున్న ఓ.దుర్గా ప్రసాద్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. దుర్గాప్రసాద్ పట్టణంలోని కోటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతను మంగళవారశ్రీనం రాత్రి దాదులూరు పరుష నిమిత్తం అనంతపురంలో ఉండే బంధువుల ఇంటి వద్దకు వెళ్లేందుకు ధర్మారం నుండి వయా చిగిచెర్ల మీదుగా బయలుదేరారు. అతివేగంతో టూ వీలర్ లో ప్రయాణిస్తూ అదుపుతప్పి చిగిచెర్ల-కందుకూరు గ్రామాల మధ్యలో ఓ గుంతలో పడి అనంతరం చెక్ డాం వద్ద గల సిమెంట్ దిమ్మకు తల తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించే వారిని, మృతుడు అవివాహితుడు అని రూరల్ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 14, మార్చి 2024

విశ్వేశ్వర రెడ్డి పై అసత్య ఆరోపణలు

విశాలాంధ్ర - ఉరవకొండ: మాజీ కమ్యూనిస్టులు కొందరు త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డిను ఓడిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కమ్యూనిస్టు నేత అశోక్ కుమార్, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి విడపనకల్లు సుంకన్న అన్నారు. బుధవారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ భూస్వాములకు, ఫ్యాక్షన్ నాయకులకు వంత పాడడానికి సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. టీడీపీ ఎమ్మెల్యే కేశవ్ ప్రోద్బలంతోనే వారు ప్రెస్‌మీట్ పెట్టారని ఆరోపించారు. టీడీపీ నాయకులు ఇచ్చిన డబ్బుతోనే మాజీ సీపీఎం నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహిం చారన్నారు. పయ్యావుల కేశవ్ సూచన మేరకు తాము విశ్వేశ్వరరెడ్డిని ఓడిస్తామని చెప్పుకున్నారని ఆరోపించారు. అందులో కొందరు ఇటీవలే తెలుగుదేశం కండువా కప్పుకున్నారని మరి వాళ్లేలా కమ్యూనిస్టులుగా చెప్పుకుంటారని ప్రశ్నించారు. భూస్వాములకు, ఫ్యాక్షన్ నాయకులకు వంత పాడుతూ నీతిమాలిన పనులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన నిలబడి కమ్యూనిస్టు నాయకుడిగా విశ్వేశ్వరరెడ్డి చేసిన పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా ఎవ్వర్ని అడిగినా చెబుతారన్నారు. విశ్వేశ్వరరెడ్డి పేద ప్రజల కోసం జిల్లాలో చేసిన పోరాటాలు ఎంతోమందికి ఆదర్శమన్నారు. అలాంటిది ఆయన్నే ఓడిస్తామని మాజీ కమ్యూనిస్టు నాయకుల పేరుతో కొందరు స్వార్థ పరులు ఏమోహం పెట్టుకోని చెబుతారని అడిగాడు. కేశవ్ మాయలో పడి తప్పుడు ప్రెస్మీట్లు పెట్టి విలువలు తగ్గించుకోకుండా ఉండాలన్నారు. కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు వసంతమ్మ, మల్లికేసి, ఉలిగన్న పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాలకు నేడు వేలం పాట

విశాలాంధ్ర - అగళి : స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 3 ద్విచక్ర వాహనములను గురువారం ఉదయం 10 గంటలకు వేలం వేస్తున్నట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు. సత్య సాయి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎస్ .ఇ .బి కమిషనర్ ఆదేశాల మేరకు పుట్టపర్తి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ అధ్వర్యంలో వివిధ కేసులలో అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన 3 ద్విచక్ర వాహనములను వేలం వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి వున్నవారు సిజ్ చేసిన వాహనాలకు నిర్ణయించిన అప్సెట్ ధరలో 10 శాతం ధరావత్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. వేలంలో వాహనాలు దక్కించుకొన్న వేలం పాటదారులు వేలం పాటలో పాడిన మొత్తం తోపాటు అదనంగా జి ఎస్ టి చెల్లించి వాహనాలు తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ఆ వాహనాలను కొనుగోలు చేసినట్లు ధ్రువీకరణ పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. ఎక్కడైన తనిఖీ చేసిన సందర్భంలో ఆ పత్రాలను చూపించినట్లయితే వాహనాలపై ఎలాంటి కేసులు లేకుండా పంపిస్తారన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక పోలీసు స్టేషన్ లో సంప్రదించాలని అయన కోరారు.

పరామర్శిస్తున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు జక్కిరెడ్డి, మరియు సిద్ధారెడ్డి కుమారుడు కృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండడంతో బుధ వారం ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, వైసిపి పార్టీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, తేజనాథ్, వసంతమ్మ, మలికేష్ తదితరులు పరామర్శించారు. వారికి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

రేపు ఆర్డిటి అనంత క్రీడా మైదానంలో సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక



విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 28నుండి జరగనున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే బాలుర, బాలికల ఏపీ జట్ల ఎంపికలు ఈ నెల 15వ తేదీన అనంతపురంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఉంటాయని ఏపీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీఈఓ సి.వెంకటేశులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఎంపికలకు ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాల నుండి 150 మంది నైపుణ్యం కలిగిన బాల, బాలికల క్రీడాకారులు హాజరవుతారన్నారు. వీరిలో ప్రతిభ కలిగిన వారిని ఆంధ్ర ప్రదేశ్ బాల, బాలికల జట్లకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 20 తేదీ నుండి కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని సీఈఓ వెంకటేశులు, రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.

బాబుతోనే ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర- ఆత్మకూరు: టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం అయితేనే ఏపీకి భవిష్యత్తుతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మండల ఇంచార్జి ధర్మవరపు బాలాజీ అన్నారు. బుధవారం గొరిదిండ్ల, గొరిదిండ్ల తాండ గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టీడీపీని గెలిపించి చంద్రబాబును సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, అనిల్ చౌదరి గడిపూటి నారాయణస్వామి, బండి పరుశురాం, మాజీ జడ్పిటిసి కుల్లాయప్ప, మాజీ ఎంపీపీ మారెక్క, మాజీ కన్వీనర్లు వెంకటనారాయణ కృష్ణమోహన్ చౌదరి, సూర్యనారాయణ, పిల్లల వేణుగోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పద్మావతమ్మ, బాలానాయక్, గోవిందనాయక్, ప్రసాద్ నాయక్, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

భోగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలో పూర్వం నుంచి ప్రసిద్ధి చెందిన శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణంతో పాటు విమానగోపుర నిర్మాణంను యుద్ద ప్రాతిపదికన చేపట్టారు. కార్య క్రమంలో భాగంగా గత రెండు రోజులుగా జరుగుతున్న అభిషేక పూజలు హెరామ యగ్నాలు బుధ వారంతో ముగిశాయి. భక్తాదులకు తెలిపిన ప్రకారం భోగేశ్వరుని చివర దర్శనోత్సవను ఘనంగా నిర్వహించారు.కడసారి దర్శనం కోసం భక్తులు దండోపదండాలుగా కదలివచ్చారు.త్వరగా నిర్మాణం పూర్తీ గావించుకొని పునర్దర్శన భాగ్యం కల్పించాలని ఆదేవ దేవున్ని భక్తాదులు వేడుకున్నారు. గత రెండురోజులుగా జరగుతున్న పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు రాముస్వామి, సురేష్, తేజేశ్వర శర్మ,చంద్ర, అనిల్, జగదీష్ బృందం కార్య క్రమాలు నిర్వ హించారు. పూర్వ లింగంలో ఉన్న శక్తిని నూతన లింగం లోకి మంత్రోత్సరణ ద్వారా శాస్త్ర ప్రకారం చేర్చి హెరామాలు చేశారు. పూర్వ లింగానికి బిందెలతో పాలు, పెరుగు, పంచామృతాలు వేసి అభిషేకం చేశారు. వచ్చిన భక్తాదు లకు తీర్థప్రసాదాలు అందిం చారు. ఈఓ క్రిష్టయ్య, డిఇ శ్రీనివాస ప్రసాద్, చైర్మన్ మురళిధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నిర్మాణ మంతటా భక్తుల సహాయ సహకారం తోపాటు వారి విరా ళాలు, దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధులుతో పునర్నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు నారాయణ మూర్తి, వెంకట రాముడు, వెంగమ్మ, భాస్కర్ రెడ్డి భక్తులు,తదితర సేవకులు పాల్గొన్నారు.

వైయస్అర్ చేయూత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కమిటీ హాల్ లో ఎంపీడీఓ సావిత్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వై యస్ అర్ చేయూత కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి పెంపొంది చడం కోసం వై యస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలుపుతూ మనకి మళ్ళీ ఈ పథకాలు అందాలన్న రాష్ట్రము అభివృద్ధి పథం వైపు నడవలన్న మనం మళ్ళీ వై యస్ జగన్ మోహన్ రెడ్డినే సీఎం గా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు వై యస్ అర్ 4వ విడత చెక్కును అందించారు . ఈ కార్యక్రమం లో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబా యి రమేష్ నాయుడు ,మాజీ జడ్పీటీసీ వెంకటరామి రెడ్డి, సర్పంచ్ పందు అనురాధ,ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, ఫటాను ఫరూక్,మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, ఎస్సీ సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు,జేసీయస్ మండల ఇంచార్జ్ శివప్రసాద్, దూద్ వలి,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

దైవ సేవతోనే సమాజం ప్రశాంతం

- అందరి కృషితో ఉత్సవాలు విజయవంతం
- చైర్మన్ రమా నందన్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ దేవుని సేవ చేస్తేనే ఎంతటి కార్యక్రమాలైనా విజయవంతం కావడమే కాకుండా సమాజం ప్రశాంత వాతావరణంలో ఉంటుందని రూరల్ సీఐ ఈరన్న తాహసిల్దార్ బాల నరసింహులు ఎంపీడీవో వాసుదేవ్ గుప్తాలు పేర్కొన్నారు. లేపాక్షి దుర్గ వీరభద్రాలయంలో శివరాత్రి మహా ఉత్సవాలు ఘనంగా విజయవంతం కావడంతో లేపాక్షి అన్నదాన కమిటీ సభ్యులు బుధవారం సాయంత్రం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నడూ లేనటువంటి విధంగా ఈసారి భారీ జన సందోహం మధ్య సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్ని విధాల నిర్వహించడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. దేవాలయంలో విద్యుత్ దీపాలంకరణ సుందరమైన పూల అలంకరణ దుర్గా వీరభద్ర స్వాముల ప్రత్యేక అలంకరణలతో దేవాలయానికి వచ్చిన భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని వారు పేర్కొన్నారు. సేవా భావం కలిగిన వ్యక్తిగా దేవాలయ చైర్మన్ కరణం రమానందం సొంత నిధులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం మొదటిసారి అన్నారు. చైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మతసామరస్యంగా అందరూ కలిసి ఎలాంటి సంఘటనలకు చోటు లేకుండా విజయవంతం చేయడం గొప్పదన్నారు. ఇంతటి కార్యక్రమానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు అధికారులు పాత్రికేయులు కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు అధికారులను ప్రజాప్రతినిధులను పూలమాలలో సెలవులతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఆదినారాయణ డాక్టర్ రాజకుమార్ ముస్లిం మత పెద్ద హబీబ్ సబ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్ అంజన్ రెడ్డి రవీంద్ర చంద్రశేఖర్ రెడ్డి ఈరన్న ఆనంద రెడ్డి బోర్లు అంజన్ రెడ్డి రామాంజనేయులుపాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని శ్రీనివాసపురం, ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ అధికారిని షాజదా బేగం, వైద్యాధికారి సయ్యద్ ముస్కిన్ హక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు గర్భం దాల్చినప్పటి నుండి పౌష్టికమైన ఆకుకూరలు, పండ్లు, క్యాల్షియం, ఐరన్ తదితర ఆహారం భుజించాలన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారం బయట అమ్మే ఫాస్ట్ ఫుడ్, స్నాక్స్ పదార్థాలు గర్భవతులు భుజించ రాదన్నారు. అలాగే బాలింతలు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం శ్రేష్టం, పిల్లలకు తల్లిపాలతోనే ఆరోగ్య పరిరక్షణ అని సూచించారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హెనాన్నూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై బుధవారం మాజీ సర్పంచ్ కేసప్ప, యూనిట్ ఇంచార్జ్ ఆనంద్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ,అలాగే రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాల్వ శ్రీనివాసులు ను గెలిపించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలను అభ్యర్థించారు. అనంతరం గ్రామాల్లో బూతుల వారిగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ సల్మాన్ వలి ,నియోజకవర్గ తెలుగు రైతు అధికార ప్రతినిధి వివిఎల్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు నాగరాజు, బీఎల్ఏలు ముక్కన్నా, సంతోష్, రఫీ, ఎల్లప్ప గారి వన్నూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ కార్యక్రమం

విశాలాంధ్ర-పామిడి: మండలం పరిధిలోని వంకరాజు కాలవ గ్రామములో వెలసిన శ్రీ పప్పురమ్మ భైరవ స్వామి దేవస్థానమునకు గురువారం భూమి పూజ కార్యక్రమం జరగనున్నది. ఈ ఆలయం 1 కోటి 30 లక్షలు లతో దేవస్థానములు పునర్ నిర్మాణము చేపట్టుటకు దేవాదాయశాఖ సిజిఎఫ్ నిధుల నుండి 1 కోటి రూపాయలు భక్తాదుల నుండి 30 లక్షలు వెరసి మొత్తం 1 కోటి 30 లక్షలు తో ఆలయము పునర్ నిర్మాణము చేపడుతున్నట్టు ఏ కృష్ణయ్య కార్య నిర్వహణ అధికారి దేవాదాయశాఖ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ శాసనసభ్యులు వై. వెంకటరామ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆహ్వానించినట్టు తెలిపారు.

ప్రభుత్వం వచ్చిన వెంటనే పథకాల అమలు

విశాలాంధ్ర- రాప్తాడు(రామగిరి): టీడీపీ వచ్చిన వెంటనే పథకాలను అమలు అవుతాయని తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు తెలిపారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ జేష్ట గంగాధర, బూత్ కన్వీనర్ ఎల్. ముత్యాలప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, నాగరాజు చౌడప్ప, ఆంజనేయులు,రామాంజనేయ సుధాకర్, బైనేని నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లను పరిశీలించిన విజిలెన్స్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - కూడేరు: మండల పరిధి లోని అరవకూరు కమ్మూరు గ్రామా లలోని అంగ న్వాడీ సెంటర్లను విజిలెన్స్ కమిటీ సభ్యులు ఓ పెద్దన్న బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీ లించి విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం. గుడ్లు పాలు ఆహారాలను అందించాలని సూచించారు. ఉపాధ్యాయులకు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఆయాలకు అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేశారు.

సిపిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల టిడిపి నాయకుడు క్లాస్ 1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి తన తండ్రి పేరిట నెలకొల్పిన సి ఏ ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ముందుగా చవ్వా గోపాల్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ముఖ్య అతిథులుగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, తాడిపత్రి టిడిపి ఇన్చార్జి జేసీ అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. సిఐఎస్ఆర్ ట్రస్ట్ మండలంలో 22 కుట్టు మిషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కుట్టు మిషన్ కేంద్రాలు యాడికి పట్టణంలో 17, పెద్ద పేట, గుడిపాడు, కొట్టాలపల్లి, నిట్టూరు, చింతలాయపల్లి గ్రామాల్లో కుట్టు మిషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుట్టు మిషన్ కేంద్రాల ద్వారా దాదాపు 1200 మంది శిక్షణ పొందుతున్నారు. కుట్టు మిషన్ కేంద్రాల్లో శిక్షణ పొందిన వారికి నామమాత్రపు రుసుము తీసుకొని మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం కుట్టు మిషన్ కేంద్రాల్లో శిక్షణ ఇచ్చిన 22 మంది మహిళ కుట్టు మిషన్ టీచర్లను ఘనంగా సన్మానిం చారు. అనంతరం సిఐఎస్ఆర్ కంప్యూ టర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది విద్యార్థులకు గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన జెసి ప్రభాకర్ రెడ్డి అస్మిత రెడ్డి మాట్లాడుతూ గోపాల్ రెడ్డి సేవా గుణం కలవాడని ఇంత మంది మహిళలకు ఉపాధి కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చవ్వా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. చవ్వా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, తాడిపత్రి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంఎ రంగారెడ్డి, చక్రధారి కంబగిరి రాముడు, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, పరిమి చరణ్, గండికోట లక్ష్మణ్, రవి కుమార్ రెడ్డి, యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -తనకల్లు: మండలంలోని కొర్తి కోట గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని రైతు భరోసా కేంద్రం ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి బుధవారం ప్రారంభించారు. అలాగే గొల్లపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ప్రారంభిం చారు. చిన్నారులకు అందుబాటులోకి భవనాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా నే చిన్నారులతో ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ముచ్చటించి గోరు ముద్ద ను చిన్నారులకు తినిపించారు. అనంతరం చీకటిమాని పల్లి గ్రామానికి చేరుకొని సచివాలయ ఆర్ బి కే వెల్నెస్ కేంద్ర భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు. అలాగే మండలంలోని కొక్కంటి గ్రామంలో 80 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ ఆదినారాయణ గంగప్ప నాయుడు, హేమశేఖర్ రెడ్డి, చిదానంద రెడ్డి, ప్రసాద్ నాయుడు నాగ ముని, అధికారులు ఎంపీడీవో పూల నర్సింలు, ఈవోపీఆర్డి ఆనందయ్య, వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, ఐసిడిఎస్ పిడి, లక్ష్మీ కుమారి, సిడిపిఓ గంగ రత్నమ్మ, సూపర్వైజర్ లక్ష్మీదేవి, డాక్టర్ ధర్మరాజు, మండల వైఎస్ఆర్సిపి నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు ,ఆర్.బి.కె, అంగన్వాడి ఆరోగ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర - అగళి : మహిళా సాధికారతే లక్ష్యం గా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్క ప్ప పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూతలకు సంబంధించిన మెగా చెక్కును పంపిణీ చేశారు. అగళి మండల వ్యాప్తంగా వైఎస్ఆర్ ఆసరా కు సంబంధించి 626 మహిళా సంఘాలకు 5995 కుటుంబాలకు రూ. 3 కోట్ల 74 లక్షల రూపాయలను, అదేవిధంగా వైఎస్ఆర్ చేయూత కింద 112482 సభ్యులకు 210.90 కోట్లు విలువ చేసే మెగా చెక్కులను ఈరలక్క ప్ప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఈర లక్కప్ప సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి మాజీ మంత్రి హెచ్ బి నరసే గౌడ్ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళినిరంగే గౌడ్ హలుకూరు కాంత రాజు, మండల జి సి ఎస్ కన్వీనర్ మహేంద్ర, పాల్గొన్నారు.

చౌలూరు మధుమతి రెడ్డిని కలిసిన నూతన చైర్మన్

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం నూతన చైర్మన్ గా నియమితులైన కొటిపి నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యుడు శెట్టిపల్లి శ్రీనివాస్ మూర్తి, సావిత్రి, గోపాల్ రావు బుధవారం చౌళూరు నందు చౌళూరు మధుమతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, వారి నియామకాలకి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు చిలమత్తూరు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సూరినారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సవిత..జననిరాజనం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం మునిమడుగు గ్రామం నుంచి తొలి విడతగా ఎన్నికల ప్రచారాన్ని బుధవారం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సవిత గ్రామంలలో మునిమడుగు, గుట్టూరు, అమ్మవారి పల్లి, చిన్నపరెడ్డిపల్లి, మోటు వారి పల్లి, కురబండ్లపల్లి, హరిపురం గ్రామాలలో పర్యటించారు ఆమెకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున నీరాజనం పలికారు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధి కారంలో ఉన్నప్పుడు మన పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. మా నాన్న ఎస్. రామచంద్రారెడ్డి, పరిటాల రవీంద్ర,బీ.కే.పార్థసారథి పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారు. అదేవిధంగా నేను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. నాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని సవిత పిలుపునిచ్చింది. లోకల్ గా ఉంటూ మీకు ఏ సమస్య వచ్చినా కూడా మీకు అండగా నిలబడతానన్నారు. వైసీపీ పార్టీలో అందరూ నాన్ లోకల్ అభ్యర్థులు, ఎన్నికలకు వచ్చి దోచుకొని పోవడమే తప్ప అభివృద్ధి చేయలేదు అన్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నియోజకవర్గాన్నే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకుందామని అన్నారు. వైసీపీ నుంచి కొంతమంది టిడిపి పార్టీలోకి చేరారు,ఈ కార్యక్రమంలో చిన్న వెంకటరాముడు, సూర్య నారాయణ, త్రివేంద్ర, పెద్దన్న, పోతన, సోమశేఖర్, రమేష్ నాయుడు, ప్రసాద్, వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు ఆమె వెంట పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోడీ సర్కారును మరోసారి ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధం - బీజేపీ

విశాలాంధ్ర- ఎన్పి కుంట: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు , అభివృద్ధిని చూసిమరో మారు బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి భారతదేశ ప్రజానీకం మొత్తం ఎదురుచూస్తోందని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ బాబ్జాన్ , బిజెపి మండల కన్వీనర్ చంద్రమోహన్ రెడ్డి లు వివరించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం మండలములోని పెడబల్లి పి కొత్తపల్లి, నంబులపూలకుంట గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ను బిజెపి నాయకులు కొనసాగించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర%ఎ% కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు వివిధ అభివృద్ధి పథకాలను అందజేశారన్నారు. ప్రతి రాష్ట్రంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ప్రజల సంక్షేమం కొరకు కేంద్రం పెద్దపీట వేస్తూ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి జిల్లా కార్యదర్శి అశోక్, మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ బా, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీయూఏపీలో ఇండియా టెకేడ్ చిప్స్- వికసిత భారత్ 2047 సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఏపీ కేంద్రీయ విశ్వ విద్యాలయం ఉపకులపతి, ఆచార్య. ఎస్. ఎ. కోరి నేతృత్వంలో "ఇండియాస్ టేకేడ్ - చిప్స్ ఫర్ వికసిత భారత్ 2047" అనే సదస్సును ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్య సి. షీలా రెడ్డి సెమీకండక్టర్ మిషన్‌పై తన విలువైన అభిప్రాయాన్ని పంచు కున్నారు. గుజరాత్‌లోని ధొలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ లో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ సదుపాయం, అస్సాంలోని మోరి గావ్‌లో అవుట్‌సోర్స్ సెమీ కండక్టర్ అసెంబ్లీ మరియు టెస్ట్ సౌకర్యం మరియు గుజరాత్‌లోని సనంద్ లో అవుట్ సోర్స్ సెమీ కండక్టర్ అసెంబ్లీ టెస్ట్ సౌకర్యం, ఈ మూడు జాతికి అంకితం చేయబడ్డాయని ఆమె పేర్కొన్నారు. 100వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆచార్య సి. షీలారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వ విద్యాలయం విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరూ భారతదేశం యొక్క టేకేడ్ విజన్, ఇండియాన్ సెమీ-కండక్టర్ మిషన్" పై ప్రధాన మంత్రి ప్రసంగం యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. విద్యార్థులు మరియు అధ్యాపకులలో సెమీ కండక్టర్లపై అవగాహనను పెంపొందించడంలో విక్షిత్ భారత్ ఏ2047 కోసం భారతదేశం యొక్క టేకేడ్- చిప్స్‌పై సదస్సు" సఫల మయ్యింది. కృత్రిమ మేధ సమాచార శాస్త్ర విభాగం మరియు వికసిత భారత్ బృందం కలిసి నిర్వహించారు. డాక్టర్ సి.కృష్ణప్రియ మరియు డాక్టర్ పి.సుమలత సమన్వయం చేశారు.